


గురువారం 30-4-2026 పేజీలు : 10

**మెదక్ ఏప్రిల్ 28**

జిల్లాలో భానుడు భగ భగ మండుతున్నాడు. వారం రోజులుగా జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రతకు తోడు ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. జిల్లాలో వచ్చే రెండు, మూడు రోజుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సంబంధిత శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. కూలర్లు, ఏసీలు విరామం లేకుండా నడుస్తున్నాయి. మధ్యాహ్నం సమయంలో తప్పనిసరిగా బయటకు వెళ్లే వారు శీతల పానీయాలు, కొబ్బరి బోండాలు తాగుతూ ఉపశమనం పొందుతున్నారు. ఎండల తీవ్రత కారణంగా జిల్లాలో వాగులు, చెరువులు ఎండిపోతున్నాయి. మూగజీవాలు దాహార్తితో అల్లాడుతున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో, బస్టాండులలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలు, నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు 45 డిగ్రీల పైన నమోదు అయితే రెడ్ అలర్ట్, 40 నుంచి 45 డిగ్రీల లోపు నమోదు అయితే ఆరెంజ్ అలర్ట్, 40 డిగ్రీల నుంచి 35 డిగ్రీల లోపు నమోదు అయితే ఎల్లో అలర్ట్, 35 డిగ్రీల కంటే తక్కువగా ఉంటే సాధారణంగా పరిగణిస్తారు.




**- బయటకు వచ్చేందుకు జంకుతున్న జనం.. - అత్యదికంగా 45.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు**

# పక్కాగా జనగణన జరగాలి

## సజావుగా ధాన్యం కొనుగోలు - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 29 :** పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు.అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి...

మిగతా 4లో...



# యూరియా బుకింగ్, రైతు గుర్తింపు కార్డు నమోదు పై అవగాహన

**అల్లాదుర్గం ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలంలోని బహిరందిబ్బ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పాంపాటి వీరన్న అధ్యక్షతన వివిధ పంటలలో సమతుల్య ఎరువుల యాజమాన్యం...

మిగతా 3లో...

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచి నెల్లిలో మార్కుల ప్రభంజనం



**జహీరాబాద్, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి న్యూస్)**
జహీరాబాద్ మండల బూచి నెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2026- 2027 సంవత్సరం పరీక్ష ఫలితాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జి మానయ అభినందించారు. ప్రథమ స్థానంలో డి సహస్ర 540/600 ద్వితీయ స్థానంలో సి సమత 527/600 మరియు తృతీయ స్థానంలో బి హెప్సిబా 525/600 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మానయ్య మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో పేరు నిలబెట్టారని విద్యార్థులను కొనియాడారు. ఫలితం ఒక దశ మాత్రమే- జీవితం ఒక ప్రయాణం అని ప్రతి విద్యార్థి గుర్తించుకోవాలన్నారు. ఫలితం శ్రమకు ఒక ప్రతిబింబం మాత్రమే -విఫలం కాదు అని అన్నారు. నేటి ప్రయత్నమే రేపటి విజయానికి పునాది అవుతుందని విద్యార్థులకు హితవు పలికారు. విజయం కోసం ఆగకుండా ముందుకు సాగాలి ఏదో ఒక రోజు విజయం నిన్ను వరిస్తుందని అన్నారు. నీ కష్టం ఎవరు చూడకపోవచ్చు, కానీ నీ విజయం అందరూ చూస్తారని అన్నారు. ఫలితాలు ఎలా వచ్చినా కృంగిపోకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలని విద్యార్థులకు హితవు పలికారు. తదుపరి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన బి సహస్ర మాట్లాడుతూ ఈ విజయం వెనుక మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల శ్రమ వారు బోధించిన పద్ధతులు మా విజయానికి దోహదపడ్డాయని అన్నారు. మా ఉపాధ్యాయులు మాకు 5 గురు చొప్పున గ్రూపులుగా విభజించి ప్రతి గ్రూపుకు ఒక ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని ఎల్లవేళలలో చదువులో నిమగ్నం చేయడం వల్ల ఈ ఫలితాలు సాధించా మన్నారు. ద్వితీయ స్థానం సాధించిన సి సమత మాట్లాడుతూ మా పాఠశాల ఉపాధ్యాయులు మాకు పాఠ్యాంశంలోని ముఖ్యమైన పాఠాలను సేకరించి అందులోని సారాంశాలను సరళ తలం చేసి ప్రతి సబ్జెక్టు లోను బోధించడం వల్ల మాకు ఈ ఘనత దక్కిందన్నారు. ఈ విజయం వెనుక మా తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉందని అన్నారు. ఇంతటి ఘన విజయాన్ని మా ఉపాధ్యాయులకు మరియు మా పాఠశాలకు అంకితం చేస్తున్నామన్నారు.

# వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



**జహీరాబాద్, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి న్యూస్)**
నియోజకవర్గ మండల పరిధిలో బుధవారం మొగుడంపల్లి మండలం సజ్జారావు పేట తాండ లో జరిగిన పవార్ రాంశెట్టి కుమార్తె వివాహ వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని నూతన వధువరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ వివాహ వేడుకల్లో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు టి.నారాయణ, సర్పంచ్ లు మన్సెందర్, చందర్, పర్వేజ్ పటేల్, సంజీవ్, చెంగల్ జైపాల్, మాజీ సర్పంచ్ లు శంకర్ నాయక్, జగదీశ్వర్, జితేందర్, బసిరెడ్డి, చందర్ నాయక్, ధర్మ నాయక్, దేవిదాస్ జాదవ్, రఘునాథ్, బి.దిలీ ప్,జి.రాజు, మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గోసంరక్షణలో చట్టపరమైన మార్గాలే అనుసరించాలి

## ఎసిపి శ్రీనివాస్ కుమార్



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**
గోవుల సంరక్షణ పేరుతో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరదని, గోరక్ష దళ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రామచంద్రాపురం ఎసిపి శ్రీనివాస్ కుమార్ సూచించారు. బుధవారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో గోరక్ష దళ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బక్రీద్ పండుగ దృష్ట్యా గోవుల అక్రమ రవాణాపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎక్కడైనా అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. స్వయంగా దాడులు చేయడం, వాహనాలను అడ్డుకోవడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో గోరక్ష దళ సభ్యులు డ్రైవర్లపై దాడులకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయని, ఇటువంటి చర్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తాయని అన్నారు. గోవుల సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అయినప్పటికీ, అది చట్టబద్ధంగా జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పశుపోషకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గోవంశ రక్షణపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గోరక్షణలో నిబద్ధతతో పనిచేసే వారికి గుర్తింపు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుకుదేవ్ జోషి, పటాన్ చెరు రామచంద్రాపురం, అమీన్ పూర్, బొల్లారం, చందానగర్ ప్రాంతాల సీఐ లు వినాయక్ రెడ్డి, జగన్నాథ్, నరేష్, రవీందర్ రెడ్డి, విజయ్, ఎస్ఐలు విజయ్ కుమార్, రామాంజనేయులు మరియు గోరక్ష దళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే ను, మేడే శ్రామిక ఉత్సవాలను జయప్రదం చేయండి

**సీఐటియూ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటియూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్**



**జహీరాబాద్, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి న్యూస్)**
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను మేడే సందర్భంగా జరిగే శ్రామిక ఉత్సవాలను జయప్రదం చేయాలని సిఐటి జిల్లా అధ్యక్షులు వీర మల్లేశం పిలుపునిచ్చారు. బుధవారం శ్రామిక భవన్లో జరిగిన మహీంద్రా ట్రాక్టర్స్ యూనియన్ కార్యకర్తల సమావేశంలో సీఐ టియూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం పాల్గొని మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం, పనిగంటల తగ్గింపుకోసం జరిగిన మహత్తర పోరాటం అని, ఆ పోరాట స్ఫూర్తితో ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్, విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేస్తా మని అన్నారు. మేడే సందర్భంగా జరిగే ర్యాలీ, సభ, మేడే వేడుకల సందర్భంగా శ్రామిక ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటియూ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్, నాయకులు గణేష్, వంశీ, తదితరులు ఉన్నారు.

# పది ఫలితాల్లో హోతీ-(కె) గురుకుల పాఠశాల విద్యార్థినుల ఘనవిజయం



G. MANASA 554/600 | B.DIKSHITHA 553/600 | A.MANJULA 551/600 | C.ISMAIL BEE 550/600 | B.DIKSHITHA 549/600 | B.SAMYUKTHA 549/600

**జహీరాబాద్, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి న్యూస్)**
బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో జహీరాబాద్ మండలం హోతీ-(కె) లోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కాలేజ్ బాలికలు విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈ పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలతో తమ పాఠశాల పేరును నిలబెట్టారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు మొత్తం 80 మంది విద్యార్థినులు హాజరుకాగా, 99 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, మార్కుల విషయం లోనూ విద్యార్థినులు సత్తా చాటారు. మొత్తం విద్యార్థినులలో 62 మంది 500లకు పైగా మార్కులు సాధించడం విశేషం. గొల్ల మనసా 554/600, బెలేగే దక్షిత 553/600 అరువుల మంజుల కుమారి551/600 చిల్లర్గి ఇస్మాయిల్ బీ 550/600, బల్లేపు దక్షిత 549/600, బ్రాహ్మణ సమ్యుక్త 549/600 విద్యార్థినుల ఘనవిజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. సురేఖ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల కష్టం, ఉపాధ్యాయుల బోధనా పటిమ తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థిను లకు, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందానికి ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# వ్యక్తి అదృశ్యం..

## మిస్సింగ్ కేసు నమోదు


**రాయికోడ్ ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**



మండల పరిధిలోని మహాబత్పూర్ గ్రామానికి చెందిన షేక్ మైనూద్దీన్ (30), తండ్రి లాయక్ అలీ అనే వ్యక్తి కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకీ తెలిసినవారు 8712661852 / 8712656770 నంబర్ కు సంప్రదించాలని ఎస్సై చైతన్య కిరణ్ కోరారు.

## నారాయణఖేడ్ మండల టాపర్‌గా సోబియా మాహీన్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 29:**





జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని సోబియా మాహీన్ 600లో 579 మార్కులు, వి. కీర్తన 600లో 577 సాధించి నారాయణఖేడ్ మండల టాపర్‌గా నిలిచినట్లు మండల వైద్యాధికారి విశ్వనాథన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. డాక్టర్. పి. సంజీవరెడ్డి.



**కల్హే ర్. 29.ఏప్రిల్. ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం బిబిపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వానికే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు స్థానిక రైతులు. అధికార అనధికార సిబ్బంది పాల్గొన్నారు.

## చిల్వర్ లో చైల్డ్ ప్రొడక్షన్ కమిటీ, సైబర్ క్రైమ్ పై అవగాహన



**అల్లాదుర్గం ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం సైబర్ క్రైమ్ పైన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అల్లాదుర్గం మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్, తహసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, ఎస్సై శంకర్, అల్లాదుర్గ్ డాక్టర్ సారిక, గడి పెద్దాపూర్ డాక్టర్ అశ్విని,సీడీపీఓ నగమణి,ఎంపీవో గంగారం, అల్లదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, సర్పంచ్ శశి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లింగప్ప, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు, బయిరాన్ దిబ్బ సర్పంచ్ వీరన్న, ఐబి తండా సర్పంచ్ శంకర్ నాయక్, గొల్ల కుంట తండా సర్పంచ్ మాన్య నాయక్, మందాపూర్ సర్పంచ్ రమ్య బుమ్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజాగౌడ్,అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు సాయిబాబా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, శేఖర్ పటేల్, ఉప సర్పంచ్ లక్ష్మీ నర్సింలు, తుకారాం, మల్లయ్య, బలరాజ్, రమేష్, అంగన్వాడీ అధ్యాపకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో రాయికోడ్ మండలం ప్రభంజనం

**రాయికోడ్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని పదో తరగతి ( ఎస్ఎస్సి ) ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందింది. తాజాగా విడుదలైన ఫలితాల్లో మండల వ్యాప్తంగా 99.55 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం ఎంఈఓ నర్సిములు,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ ఏడాది నిర్వహించిన ఎస్ఎస్సి పరీక్షలకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 442 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 440 మంది ఉత్తీర్ణులు కావడం విశేషం. కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే తృటిలో ఉత్తీర్ణత కోల్పోవడం గమనార్హం. మండలంలోని పాఠశాలల ప్రదర్శన కూడా ప్రశంసనీయంగా ఉంది. మొత్తం 11 పాఠశాలలలో 9 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించి రికార్డు సృష్టించాయి. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా మెరుగైన ఫలితాలు సాధించడం విశేషంగా నిలిచింది. ఈ ఫలితాల్లో టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ( గర్ల్స్) అల్లాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని బచెపల్లి శిరీష (తండ్రి: శంకరయ్య) 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆమె ప్రతిభపై ఎంఈఓ నర్సిములు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలల వారీగా ముఖ్య ఫలితాలు: టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ( గర్ల్స్) అల్లాపూర్ - 78 మంది హాజరు, 100% ఉత్తీర్ణత, టాపర్: 580 మార్కులు, శ్రీ వివేకానంద హైస్కూల్ రాయికోడ్ -- 63 మంది, 100% టాపర్: 571, జెడ్పి హైస్కూల్ సింగీతం -31 మంది, 96.77% టాపర్: 567, జ్ఞాన జ్యోతి విద్యాలయం రాయికోడ్ -20 మంది, 100%, టాపర్: 560, జెడ్పి హైస్కూల్ రాయికోడ్ - 65 మంది, 98.46%, టాపర్: 558,కేజీబీవీ రాయికోడ్ -48 మంది, 100%, టాపర్: 558,జెడ్పి హైస్కూల్ కర్చల్ -12 మంది, 100%, టాపర్: 557, తెలంగాణ మోడల్ స్కూల్ రాయికోడ్ -- 98 మంది, 100%, టాపర్: 555. ఈ అద్భుత ఫలితాల నేపథ్యంలో మండలంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, తల్లిదండ్రులు ఘనంగా అభినందించారు. విద్యాశాఖ అధికారులు కూడా రాయికోడ్ మండలాన్ని ప్రశంసిస్తూ, ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.మొత్తంగా రాయికోడ్ మండలం విద్యా రంగంలో మరోసారి తన ప్రతిభను చాటుతూ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

# ముచ్చటగా మూడోసారి పదిలో వందశాతం ఫలితాలు







**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 29:**

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభం నుండి చివరి వరకు పదవ తరగతిలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని ఉపాధ్యాయులు తమ బోధనలతో అనుకున్నది సాధించారని అనడానికి నిదర్శనం విద్యార్థుల నేటి ఫలితాలే.. ముద్దాపురం వైష్ణవి 550 మార్కులతో ప్రథమ స్థానం, ఎన్ .శరణ్య 541 ద్వితీయ స్థానం, కె.రాధిక 540 తృతీయ స్థానం మార్కులతో పాఠశాల టాపర్ లుగా నిలిచారు.ఇలా గత సంవత్సరం 500 మార్కులకు పైగా ఆరు మంది విద్యార్థులకు వచ్చాయి. ఈసారి తొమ్మిది మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు రావడంతో ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. వరుసగా మూడోసారి 100% రిజల్ట్ రావడంతో ఉపాధ్యాయుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## యూరియా బుకింగ్, రైతు గుర్తింపు కార్డు నమోదు పై అవగాహన

**అల్లాదుర్గం ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**



అల్లాదుర్గం మండలంలోని బహిరందిబ్బ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పాంపాటి వీరన్న అధ్యక్షతన వివిధ పంటలలో సమతుల్య ఎరువుల యాజమాన్యం, యూరియా బుకింగ్ అప్మరియు రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ పైన అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలకు అనర్హుల్గా అవుతారని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు సమతుల్యంగా వాడాలని సూచించారు. అనగా 4:2:1 ( నత్రజని : భాస్వరం : పోటాషియం) నిష్పత్తి లో వేసుకోవాలని నత్రజని మొక్క పెరుగుదలకు, ఆకుల రసభరితంగా ఉండేలా చేస్తుందని నత్రజని ని సిఫార్సు కి మించి వేయడం వలన తెగుళ్ళు ఎక్కువ సోకే అవకాశం ఉందని పేర్కొన్నారు. భాస్వరం విత్తనం మొలుకేత్తడానికి ఉపయోగపడుతుం దన్నారు. సాధారణంగా భాస్వరం పోషకం యొక్క లభ్యత 15- 20 % వరకు ఉంటుందని, మిగిలిన భాగం భూమిలో ఉన్న భార మూలకాలతో స్థిరికరించబడుతుందికావున ఇది మొక్కల ఇది మొక్కలకు అందదన్నారు. అలాగే కాంప్లెక్స్ ఎరువులు వాడడం వలన పోషకాల లభ్యత తగ్గుతుందని క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## ర్యాంకులు సాధించిన ముస్లాపూర్ పాఠశాల విద్యార్థులు...

**అల్లాదుర్గం ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**







అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామ పదో తరగతి పరీక్ష ఫలి తాల్లో ముగ్గురు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. 500కు పైగా మార్కులు సాధించి ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు. మొల్ల నేహా 573 మార్కులు సాధించి పాఠశాల నుండి ప్రథమ ర్యాంకు సాధించినట్లు, ఇప్పనందు 571 మార్కులతో రెండవ ర్యాంక్, దుర్గాప్రసాద్ 570 మార్కులతో మూడవ ర్యాంకు సాధించినట్లు ఉపాధ్యాయుడు జనార్ధన్ తెలిపారు. పదవ తరగతిలో బాగా కష్టపడి చదివి తమ పాఠశాలకు మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులను జనార్ధన్ ప్రశంసించారు.

# పక్కాగా జనగణన జరగాలి

## సజావుగా ధాన్యం కొనుగోలు - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 29 :** పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు.అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలనిఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాలతో గీతా స్కూల్ విద్యార్థులు





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 29:** బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, కొమిడాల సాయిచరణ్ రెడ్డి - 575,పి. రాజేష్ -574,జి. శ్రీజ - 574,సుధా మహి - 571,ఏ. చరణ్ - 571,వి. భవ్య - 571,బి. వరుణ్ - 569,జి. స్ఫూర్తి - 568, కే. విఘ్నేశ్ - 568,ఒక్కో మార్కు విజయానికి నిదర్శనం కాగా, 106 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది.

ఈ ఘన విజయంపై పాఠశాల కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల చైర్‌పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు రవీందర్ గౌడ్, నారాయణ గుప్త, భరత్, డాక్టర్ మౌనిక, ప్రిన్సిపాల్ అరుణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్‌లు శేఖర్, దయాకర్ గౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 29 :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం సర్పంచ్ దేవన్నగారి శేఖర్, పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ అన్నారు. మండలం లోని కొల్చారం సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొల్చారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దేవన్న గారి శేఖర్ , పోతం శెట్టిపల్లి రైతు వేదిక వద్ద సర్పంచ్ పాతుర్ దయాకర్ గౌడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్చారం సర్పంచ్ దేవన్న గారి శేఖర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం మద్దతు ధరను పెంచుతూ వస్తుందని, కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించు కొని, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు సెంటర్లోనే రైతు తన ధాన్యాన్ని అమ్మాలని తెలిపారు. కొల్చారంలో సొసైటీ మాజీ చైర్మన్ మనోహర్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, సొసైటీ సీఈఓ కృష్ణ, వార్డు సభ్యులు, పోతంశెట్టిపల్లి రైతు వేదిక వద్ద ఉప సర్పంచ్ గుండు నాని, సీఈవో కృష్ణ, సిబ్బంది బిట్ల నర్సింలు, ఏఈఓ నిరోషా, వార్డు మెంబర్లు నాయికోటి మహిపాల్, గొల్ల ఏగొండ, బుట్ట శ్రీనివాస్, చిట్యాల యాదయ్య,గడ్డమీది నర్సింలు, సాయిని సిద్దిరములు, కొమ్ముల చిన్నగౌడ్, పాతూరి రామకృష్ణ గౌడ్,చాకలి నాగరాజు,నర్సింలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన మోడల్ స్కూల్ బాలికలు

**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 29):**



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మెదక్ జిల్లా రేగోడు తెలంగాణ మోడల్ స్కూల్ బాలికలు సత్తా చాటారు. మండలంలో మొత్తంగా 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 188 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ గురునాథ్ బుధవారం విలేకరులతో వెల్లడించారు. మోడల్ స్కూల్ విద్యార్థి ఎం. కీర్తన 576 మార్కులు సాధించి మండల మొదటి టాపర్ గా నిలిచారు. తూర్పు హర్షవర్ధని 567 మార్కులు సాధించి మండల రెండవ టాపర్ గా తన సత్తా చాటుకున్నారు. మంద నిక్షిత 561 మార్కులు సాధించి మూడవ టాపర్ గా నిలిచారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని లను ఎంఈఓ గురునాథ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ, ఉపాధ్యాయ బృందం, ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

# పిల్లుట్లలో ఐకెపి కొనుగోలు కేంద్రం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 29:**



శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమం శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ హరికృష్ణ,రమణ గౌడ్,చింత స్వామి,బుర్ర పోచగౌడ్,ఏపీఎం పెంటయ్య,సీసీ భాగ్య,వీఓఏ విజయలక్ష్మి,పార్వతి, రమాదేవి,పిల్లి మధు,గుర్రల గణేష్,గుల్లయ్య,రవి, అరవింద్, శివకుమార్,చింత భాగయ్య,సంద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధు లు,గ్రామ పెద్దలు,రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ మాట్లాడుతూ,ఐకెపి కేంద్రంలో రైతులు తీసుకొచ్చే వడ్లను త్వరగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనుకూలంగా గ్రేడ్- ఏ వడ్లకు క్వింటాలుకు రూ.2389,సాధారణ రకం వడ్లకు రూ.2369 కనీస మద్దతు ధర అందిస్తున్నదని చెప్పారు.అదేవిధంగా సన్నారకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు.

# శివ్వంపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజి రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 29:**



మండల కేంద్రమైన శివంపేటలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బొట్టు లక్ష్మి--నర్సింలు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా కొంతాన్‌పల్లి గ్రామంలో కుల్ల వెంకటేష్--లత దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు,

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మధవ రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మురళి గౌడ్,మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం, కమల,రత్నాపూర్ సర్పంచ్ ఆంజనేయులు,దొంతి ఉపసర్పంచ్ శ్రీనివాస్,పిల్లుట్ల ఉపసర్పంచ్ స్వామి,మండల కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్,గడ్డమీది కృష్ణ గౌడ్,నారా గౌడ్,మంతూరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల ఎక్స్ కోఆప్షన్ సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సికింద్లాపూర్‌లో బాల పంచాయతీ కార్యక్రమం

### చిన్నారుల్లో నాయకత్వ లక్షణాల పెంపుకు చర్యలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 29:**
తెలంగాణ పోలీస్ శాఖలోని సీఐడీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాల పంచాయతీ కార్యక్రమాల్లో భాగంగా మెదక్ జిల్లాలోని శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో చిన్న వయస్సు నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, బాల్య వివాహాల నివారణ,బాలలపై దాడులు (చైల్డ్ అబ్యూస్) వంటి అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యంగిస్థాన్ ఫౌండేషన్ వాలంటీర్లు గ్రామానికి వచ్చి సుమారు 15 మంది పిల్లలను ఎంపిక చేసి వారితో బాల పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యతలపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి,తూప్రాన్ సీఐ రంగాకృష్ణ,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి పాల్గొని బాలల రక్షణ,వారి హక్కులు,సమాజంలో వారి పాత్రపై




వివరణ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్,గ్రామ పాలకవర్గ సభ్యులు,ఎంపీడీవో,ఐసీడీఎస్ సూపర్వైజర్,ఎంపీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఇతర అధికారులు హాజరయ్యారు, ఈ బాల పంచాయతీ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి,సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి మార్గం సుగమం అవుతుందని అధికారులు తెలిపారు.

# ఆధునిక సాగుతోనే అధిక లాభాలు







**కౌడిపల్లి, ప్రజా జ్యోతి ఏప్రిల్ 29**
రైతులు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి, శాస్త్రీయ పద్ధతులను పాటిస్తేనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. బుధవారం కౌడిపల్లి రైతు వేదికలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా. టి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ పద్ధతుల ద్వారా భూసారాన్ని పెంచుకోవాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను పండించాలని కోరారు. మరో శాస్త్రవేత్త హారిక మాట్లాడుతూ.. వరికి బదులుగా వేసవిలో టమాట, మిరప, ఆకుకూరలు, పుచ్చకాయ సాగు చేస్తే తక్కువ సమయంలో అధిక ఆదాయం వస్తుందన్నారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని, పురుగు మందుల పిచికారీలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. శాస్త్రవేత్తలు, అధికారుల సలహాల మేరకు సాగు చేయాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ స్వప్న, ఉపసర్పంచ్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, రైతులు పాల్గొన్నారు.







## సర్కారు బడి సత్తా...

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 29:**
ప్రభుత్వ పాఠశాల అంటే సాధారణం అనుకునే రోజులు పోయాయి. ఇప్పుడు సర్కారు బడులే సక్సెస్‌కు కొత్త నిర్వచనం చెబుతున్నాయి. కష్టపడి చదివిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి, తమ ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. వెల్దుర్తి పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈసారి పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పది పరీక్షలకు హాజరైన 150 మంది విద్యార్థులంతా 100% ఉత్తీర్ణత సాధించడం నిజంగా గర్వించదగ్గ విషయం. మండల స్థాయిలోనే టాప్ ర్యాంకులు సాధిస్తూ గొట్టిముక్కుల అక్షయ -- 560 మార్కులతో 1వ స్థానం, శెట్టి మేఘన -- 556 మార్కులతో 2వ స్థానం, రాగుల లిప్సిక -- 553 మార్కులతో 3వ స్థానం అదే విధంగా 42 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం ప్రత్యేక ఆకర్షణగా





నిలిచింది. ఈ అద్భుత ఫలితాల వెనుక విద్యార్థుల కష్టంతోపాటు, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం అన్నీ కలిసొచ్చాయి. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మార్గనిర్దేశం, టీచర్ల కృషి ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయి. ఇది కేవలం ఫలితం కాదు, వెల్దుర్తి పాఠశాల భవిష్యత్తు విజయాలకు నాంది, ఇలానే మరిన్ని ఉన్నతపలితాలను సాధిస్తూ ముందుకు సాగాలని ప్రధానోపాధ్యా యులు సాంబయ్య పేర్కొన్నారు.

## బాలల రక్షణ.. ఊరి బాధ్యత!



**నర్సాపూర్ ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**
బాలల హక్కుల పరిరక్షణలో గ్రామ స్థాయి కమిటీలు చురుగ్గా వ్యవహరించాలని అధికారులు కోరారు. బుధవారం ఆవంచలో నిర్వహించిన సమావేశంలో సీఐ జాన్ రెడ్డి, ఎంపీడీవో మౌజంహుస్సేన్, ఎస్ఐ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ విద్యా, వికాస హక్కులు ఉంటాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టాలని, మొబైల్ వ్యసనం నుంచి పిల్లలను దూరంగా ఉంచి చదువుపై ఆసక్తి కలిగించాలని సూచించారు. సర్పంచ్ స్రవంతి కరుణాకర్ మాట్లాడుతూ.. బాలల భద్రతకు తమ గ్రామం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివకుమారి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో విష్ణు ప్రభంజనం.

**నర్సాపూర్ ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**
పదో తరగతి ఫలితాల్లో విష్ణు ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటారు. పరీక్షలకు హాజరైన 55 మందికి 55 మంది ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలతో పాఠశాల రికార్డు సృష్టించింది. వి. సంకీర్త్ 574 మార్కులతో టాపర్‌గా నిలవగా, వి. గౌతమ్ (569), ఎన్. సిరి (564), ఎస్. నిశాంత్ రెడ్డి (564), కే. భవ శ్రీ (563) అత్యుత్తమ మార్కులు సాధించారు. 32 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ విజయంపై ప్రాదనోపద్యాయురాలు నాగజ్యోతి, ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ హర్షం వ్యక్తం చేస్తూ.. విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## ఆటోలో ఫ్యాన్.. అదిరింది డ్రైవర్ ప్లాన్.!



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
ఎండలు మండిపోతున్న వేళ ప్రయాణికుల ఇబ్బందులను గమనించిన ఓ ఆటో డ్రైవర్ వినూత్నంగా ఆలోచించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ పెట్రోల్ బంకు సమీపంలో నిలిపి ఉన్న ఈ ఆటో అందరినీ ఆకట్టుకుంది. వేసవి తాపం నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు, వెనుక సీటులో కూర్చునే వారికి నేరుగా చల్లటి గాలి తగిలేలా ఆ డ్రైవర్ రెండు చిన్నపాటి టేబుల్ ఫ్యాన్లను అమర్చాడు. ప్రయాణం సౌకర్యవంతంగా ఉండేలా ఆటోలో అతడు చేసిన ఈ చిన్న మార్పు స్థానికులను ఆకట్టుకుంది.

